EENADU

15 JUN 2021

## స్వచ్ఛంద కార్యకర్తలకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల వంటి అత్యవసర సమయాల్లో ఉచితంగా సేవచేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో చేరేందుకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని పరిపాలనాధికారి అమన్‌శర్మ తెలిపారు. చేయాల్సిన పనులు, అర్హత, ఎంపిక వివరాల కోసం www.yanam.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని, ఇతర వివరాలకు తమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

**యానాం:** యానాంలో కురసాంపేట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన టీకా కేంద్రాన్ని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వం నిర్దేశించిన వయోపరిమితిలో ఉన్న ప్రతి ఒక్కరూ కొవిడ్ టీకా వేయించుకోవాలని, ఆగస్టు 15 నాటికి లక్ష్యం పూర్తికావడానికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం స్థానిక కమలానెహ్రూ బాలికోన్నత పాఠశాలలో టీకా నమోదు కేంద్రాన్ని సందర్శించారు. 18 నుంచి 44 ఏళ్ల మధ్యవారికి 200 డోసులు వేయించుకునేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని పరిపాలనాధికారి అమన్‌శర్మ సూచించారు. కొత్తపేటలో పెద్దలకు కొవిడ్ టీకా ప్రయోజనాల గురించి అధికారులు అవగాహన కల్పించారు.

## యానాం ఆసుపత్రిలో కాలం చెల్లిన మందుల పంపిణీ

**యానాం:** యానాం ప్రభుత్వాసుపత్రిలో సోమవారం కంటి చికిత్స కోసం రాగా, ఈ ఏడాది ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసిన చుక్కలమందు ఇచ్చారని ఓ రోగి ఆరోపించారు. ఇలా ఎందుకు చేశారని ఆ మందు ఇచ్చిన ఉద్యోగిని ప్రశ్నించగా వెనక్కు తీసుకున్నారన్నారు. దీనిపై ఆరోగ్యశాఖ డీడీ కాశి సత్యనారాయణ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా తక్షణమే విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

ANDHRA JYOTHI

15 JUN 2021

## అర్హులంతా టీకా వేయించుకోవాలి

యానాం, జూన్ 14: అర్హులంతా టీకా వేయించుకోవాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. కురసాంపేట ప్రభుత్వపాఠశాలలో పరిపాలనాదికారి అమన్‌శర్మ నేతృత్వంలో ఏర్పాటుచేసిన శాశ్వత టీకా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18-44 ఏళ్ల వారు ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కోవాలని, 45ఏళ్లు దాటినవారు కేంద్రానికి వచ్చిన టీకా వేయించుకోవాలన్నారు.

## ఆనందయ్య ఆయుర్వేదం మందు పంపిణీకి ఏర్పాట్లు

యానాం, జూన్ 14: నెల్లూరు ఆనందయ్య మందును యానాం ప్రజలకు యానాం వృద్ధాశ్రమం ద్వారా ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 20వేల ఆయుర్వేద ప్యాకెట్లు బుక్ చేసినట్లు చెప్పారు. అలాగే యానానికి చెందిన తోటరాజు తీసుకువచ్చిన ఆయుర్వేద మందు వృద్ధాశ్రమం ద్వారా పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈమందు కావాలని ఎవరైనా అడిగితే వృద్ధాశ్రమ సిబ్బంది ఇంటికే వచ్చి ఇస్తారని చెప్పారు.

SAKSHI

15 JUN 2021

## దరఖాస్తుల ఆహ్వానం

యానాం: వైపరీత్యాల సమయంలో స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు పుదుచ్చేరి ప్రభుత్వం పౌరరక్షణ దళాన్ని (సివిక్ డిఫెన్స్ ఫోర్స్) ఏర్పాటు చేస్తుందని దానిలో నమోదుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్ఏఒ అమన్‌శర్మ సోమవారం ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛందంగా సేవలు అందించే ఈ విభాగానికి వచ్చేవారికి ఎటువంటి గౌరవ వేతనం, రెమ్యునరేషన్ ఇవ్వరని తెలిపారు. యానాం అభ్యర్థులు దరఖాస్తులు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.యానాం.జీవోవీ.ఇన్‌లో ఉందని దానిని డౌన్‌లోడ్ చేసుకుని ఈ నెల 30 లోపు పంపాలని వివరాలకు 0884-2321223, 2325105 ఫోన్ చేయాలని కోరారు.

## వ్యాక్సినేషన్‌తోనే కరోనాపై విజయం

యానాం: కరోనాపై విజయం సాధించడానికి పూర్తి స్థాయిలో వ్యాక్సినేషన్ చేయడం ఒక్కటే మార్గమని యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కురసాంపేటలో శాశ్వత టీకా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆగస్టు 15 నాటికి నూరు శాతం వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తై అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని కోరారు.

Scanned with CamScanner